01ATP14F_01ATP14F.qxd 14-04-2025 PM 11:00 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 15 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# నడిరోడ్డు పై బేడీలతో వైసిపి కార్యకర్తలు

**- భగ్గుమన్న నాయకులు, కుటుంబీకులు కలకలం రేపిన పోలీసుల తీరు**




విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

**హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ఓ కేసులో వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం నడిరోడ్డుపై బేడీలతో నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఇది తెలిసిన వైసీపీ శ్రేణులు, నిందితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట టిడిపికి చెందిన మోహన్ అనే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడి సెల్ఫీ వీడియోని రిలీజ్ చేశారు. ఆ వీడియో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ నవీన్ రెండు రోజుల కిందట మోహన్ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసులకు ఆధ్వర్యంలో ఫిర్యాదు రాగా ఈ ఇద్దరినీ ఆదివారం అనంతపురం సమీపంలోని గూగూడు వద్ద అరెస్టు చేసినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిందూపు రానికి తీసుకొచ్చిన పోలీసులు గురునాథ్ సర్కిల్ నుంచి లోకేష్, నవీన్ లను బేడీలతో వన్ టౌన్ స్టేషన్ వరకు సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నడిపించుకుంటూ తీసుకెళ్లడం తాజా వివాదానికి కారణమైంది. ఈ ఉదంతం పై సాయంత్రం ప్రెస్ క్లబ్ లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త వేణురెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా నిందితుల కుటుంబీకులు కూడా హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు వ్యవహరించిన తీరు ఒక బ్లాక్ డేగా అభివర్ణించారు. ఎమ్మెల్యే, పిఏలు చెప్పినట్టు పోలీసులు నడుచుకు ఒటున్నారని పసుపు కండువాలు వేసుకొని డ్యూటీ నిర్వహించాలని వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన దళిత, బీసీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలను అమానుష రీతిలో బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు అంటే తనకు ఎంతో గౌరవం ఉండేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. లోకేష్, నవీన్ లపై హత్యాయత్నం సెక్షన్ ను ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ఉదయం దళిత నాయకులంతా కలిసి వన్టౌన్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నిందితుల భార్యలు మాట్లాడుతూ తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారంగా శిక్షించాలని ఇలా రోడ్డుపై ఊరేగింపు గా బేడీలతో తీసుకురావడం తమకు తీరని ఆవేదన కలిగించిందని అన్నారు. సమావేశంలో దళిత నాయకులు రామ్మూర్తి, నర్సింహులు, శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు శివకుమార్, మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు ఆసిఫ్, కౌన్సిలర్ మల్లికార్జున, నాగరాజు, శివ శంకర్ రెడ్డి, చంద్ర రెడ్డి, అయూబ్, ఫరుక్, కొటిపి శ్రీనివాస్ రెడ్డి, కురుబ హరి తదితరులు పాల్గొన్నారు. జీపు చెడిపోయినందునే నడిపించడం : డి.ఎస్.పి నిందితులను పోలీస్ స్టేషన్ తీసుకొస్తుండగా గురునాథ్ సర్కిల్ వద్ద రాగానే పోలీస్ జీపు చెడిపోయిందని, అందువల్లే వారిని స్టేషన్ వరకు నడిపించుకుని తీసుకురావడం జరిగిందని హిందూపురం డి.ఎస్.పి మహేష్ తెలిపారు. జగన్ ను దూషించిన కేసులో నిందితుడు మోహన్ పై దాడి చేసిన ఘటనలో ఇద్దరికీ లింక్ ఉన్నందున వీరిపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. నిందితులిద్దరిని రోడ్డుపై కొట్టుకుంటూ స్టేషన్కు తీసుకువచ్చారని వైసీపీ నేతలు ఆరోపించడాన్ని డిఎస్పి తప్పు బడుతూ అవన్నీ అసత్యాలని అన్నారు. నిందితులో లోకేష్ పై పలు కేసులు ఉన్నాయని వాటిని కూడా దర్యాప్తు చేపడతామన్నారు.

## డప్పు కొడుతూ రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**- జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు - కార్యక్రమంలో ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కలెక్టర్, జేసీ**

**- అంబేద్కర్ లేని దేశాన్ని మనం ఊహించలేం..ఎమ్మెల్యే దగ్గుపాటి- కేజీబీవీల్లో సీట్ల పెంపు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తాం**



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



చెక్కును అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

134 ఏళ్లుగా ఒక వ్యక్తిని దైవంగా భావిస్తూ కొలుస్తున్నారంటే అది ఒక్క అంబేద్కర్‌కు మాత్రమే సాధ్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా టీడీపీ, ఇతర రాజకీయ, ప్రజా సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. నగర వీధుల్లో ఎమ్మెల్యే స్వయంగా డప్పు కొడుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డప్పు కొట్టడం చూసి ఇతర నాయకులంతా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్ని కుల సంఘాల నాయకులు తరలివచ్చి అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత జడ్పీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అంబేద్కర్ లేని భారతదేశాన్ని మనం ఊహించలేమన్నారు. ఆయన వలన ఈరోజు అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నామన్నారు. అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే ఆరాధ్యుడు కాదని ప్రతి ఒక్క కులానికి ఆయన ఒక స్ఫూర్తి ప్రదాత అని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగం కూటమి వచ్చాక మాత్రమే అమలవుతోందని గత ఐదేళ్లలో ఇలాంటి పాలన కనిపించలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ప్రస్తుతం ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారు చాలా సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారని వాటి పరిష్కారానికి ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. ముఖమంత్రి చంద్రబాబు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటపడుతున్నారన్నారు. ఈ బడ్జెట్‌లో 20వేల 281కోట్లు ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించారన్నారు. 8970కోట్లు ఎస్సీలకు కేటాయించారన్నారు. విద్యాశాఖలో ఏ సమస్య ఉన్నా ప్రత్యేకంగా మంత్రి నారా లోకేష్ దృష్టిసారిస్తున్నారని వాటిని రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారన్నారు. కేజీబీవీల్లో సీట్లు పెంచాలని విజ్ఞప్తి చేశారని.. అయితే అక్కడ సీట్లు పెంచితే అందకనుగుణంగా మౌళిక వసతులు కూడా కల్పించాల్సిన అవసరం ఉంటుందన్నారు. అందుకే మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వచ్చే ఏడాది నుంచి సీట్లు పెంచే విధంగా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ మేయర్ స్వరూప, మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ విశాలాక్షి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఆదెన్న, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేశులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, మణికంఠ బాబు, సిరిశాల రాంబాబు, వేలూరు మారుతి నాయుడు, కదిరప్ప,టిడిపి ఎస్సీ సెల్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కంబదూరు, ఏప్రిల్14, ప్రభాతవార్త**

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేనీ సురేంద్రబాబు అన్నారు. కంబదూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన డా .బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టిడిపి శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబ ేద్కర్ అని కొనియాడారు. అంతేకాకుండా కంబదూరులో అంబే ద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను ఎస్సీ నాయకులు ఘనంగా సన్మాని ంచారు.ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు
అంబేద్కర్ మార్గం..అజరామరం..!
4 >>

## సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించటమే చంద్రబాబు లక్ష్యం

**అంబేద్కర్ భవన్ నిర్మిస్తాం - అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రభుత్వవిప్ కాలవ శ్రీనివాసులు.**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ



అన్నదానం చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

**రాయదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

ఆర్థిక అసమానతల్లేని సమాజ నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. దేశానికి లిఖిత రాజ్యాం గాన్ని అందించిన మహనీ యులు బిఆర్ అంబేద్కర్ కలలు కన్న ఆశయ సాధనకు ముఖ్య మంత్రి అమల్లోకి తెచ్చిన పి4 విధానం ఎంతగానో దోహదప డుతుందన్నారు. సమాజంలో అత్యంత వెనుకపడ్డ బడుగు, బల హీన వర్గాల ను అభివృద్ధి బాటలో నడిపించాలన్నదే ప్రధాన ఉద్దేశ మన్నారు. రాయ దుర్గంలో సోమవారం జరిగిన డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ మేధావుల్లో అగ్ర గణ్యులు, దళిత ముద్దుబిడ్డ జయంతి వేడుక లను టిడిపి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహి స్తోందన్నారు. ఆర్థిక అంతరాలు సమాజ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. పేర్లు, కులా లు, మతాలు వేరైనా అందరూ మనుసుల మేనని, సాటి మనిషిని ప్రేమిం చాలనే భావన సమాజంలో కల్పిస్తూ అంతరాలు పూర్తిగా నిర్మూలించటానికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బలహీనవర్గాల స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు పూర్వవైభవం తీసుకురావటం జరిగిందన్నారు. బడుగులకు మేలుచేసే ప్రభు త్వం ఏపిలో చంద్ర బాబు నాయకత్వంలో పని చేస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు, సామాజిక అంతరాలు తొలగించటానికి అంబేద్కర్ ఆలోచనలన్నీ ప్రభుత్వం తూచా తప్పక పాటిస్తోందన్నారు. పేదరికంలేని సమాజ నిర్మాణా నికి దోహదపడే పి4 విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతున్నదన్నారు. సమాజం నుండి ఆర్థికంగా బాగుపడ్డ వ్యక్తులు, సంస్థలు సమాజ శ్రేయస్సు కోసం దాతృ త్వంతో ముందుకొచ్చే వారి సహాయ ,సహకారాలతో రాబోయే మూడు నాలుగేళ్లలో కనీసం 20లక్షల కుటుంబాల నఉ పేదరికం నుండి బ యటకు తీసుకు రావాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంద న్నారు. అలాగే పట్టణం లోని అంబేద్కర్ విగ్రహంతో పాటు అంబేదనకర్ భవన్ కూడా తప్పక నిర్మించి తీరుతాననని భరోసా ఇచ్చారు. గత టిడిపి ప్రభు త్వంలోనే తాము మంత్రిగా ఉన్నప్పుడు రూ.కోటి నిధులు మంజూరు చేయి ంచిన తరువాత వచ్చిన వైకాపా విస్మరించిందన్నారు. అందుకు మున్సి పాలిటి లోను అనుమతులు తీసుకుని తదుపరి జిల్లా కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు. అంబేద్కర్ భవనం నిర్మాణం బాధ్యత తాను తీసుకొంటా నన్నారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి పట్టణంలో కొత్త అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గం ఇన్‌చార్జ్ కరేగౌడ మంజునాథ, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్‌కి ఘన నివాళులు






అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు, మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవముల సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సర్కిల్‌లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ఎంపి, ఎమ్మెల్యేలు డప్పు కొట్టుకుంటూ జడ్పి వరకు వచ్చారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ లోని డి.పి.ఆర్.సి. సమావేశ మందిరంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి మహోత్సవం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, జడ్పి వైఎస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ముందుగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీ, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు. దళిత సంఘాల నాయకులు సమస్యలు ఏమైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పాటై మొట్టమొదటి పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టాక ఎస్సీల కోసం దాదాపు 20,259 కోట్లకుపైగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ గురించి ప్రతిరోజు ఒకసారి ఆలోచించి మనం జీవనం గడపాలన్నారు. ఆయన ఒక బృందానికి, కులానికి సంబంధించిన వారు కాదని, ఆయన దేశానికి చెందినవారుకాదని, ఎక్కడెక్కడ మనుషులు ఉన్నారో వారందరికీ, ప్రపంచానికి చెందినవారు డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. మనదేశంలో రాజ్యాంగాన్ని రాసిన తర్వాత ఎన్నో దేశాలలో స్ఫూర్తి పొంది మన రాజ్యాంగం ఎలా ఉండాలని వాళ్ళు రాసి వాళ్ల దేశాన్ని వారు తీర్చిదిద్దుకున్నారన్నారు. ఈ సభలో చాలా విషయాలు మా దృష్టికి సంఘాల నాయకులు తీసుకువచ్చారని, ఇందులో పిజిఆర్ఎస్‌కు సంబంధించి తాను, జాయింట్ కలెక్టర్ అర్జిదారుల భూమి వద్దకు వెళ్తామని చెప్పామని, పోయిన వారం నుంచి దానిని మొదలుపెట్టామని, ప్రతివారం తనిఖీ చేస్తామన్నారు. పిజిఆర్ఎస్‌ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలని, అర్జీదారుడు పిజిఆర్ఎస్ రసీదును తీసుకురావాలని, అర్జీలతో పాటు గతంలో ఇచ్చిన అర్జీలు కూడా ఇవ్వాలన్నారు. స్మశాన వాటికల ఏర్పాటుపై దృష్టి పెట్టామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. బదిలీలు, పదోన్నతులలో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నామన్నారు. సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు స్మరిస్తేనే అంటరానితనంతో అణగారిన వర్గాలుగా గుర్తింపు పొందిన వారిని అత్యున్నత స్థానంలో కూర్చోపెట్టాలని మహా సంకల్పాన్ని తీసుకున్న మహా మనిషిగా మనందరం గుర్తు పెట్టుకోవాలన్నారు. స్వతంత్రం అనంతరం సభ్య సమాజం ఏర్పాటు చేసుకోవాలని, అందరూ కలిసిమెలిసిగా జీవించాలని, ధనిక పేద తారతమ్యాలు ఉండరాదని ఆలోచనలతో రాజ్యాంగాన్ని రచించి అందరి ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలకు దిశానిర్దేశం ఇచ్చారన్నారు. అంబేద్కర్ ఆశయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎలాంటి కుల వివక్ష ఉండరాదని, ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని, వాటి కోసం పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాలయోగిని లోక్ సభ స్పీకర్ గా పెట్టారని, దళిత మహిళను హోం మంత్రిగా చేశారని, ఎవరు మంచి చేస్తున్నారు, సమతుల్యాన్ని పాటిస్తున్నారు అనేది అందరూ గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ భవనానికి 12 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజకీయంగా ప్రజాప్రతినిధులుగా తిరగగలుగుతున్నారంటే మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ వల్లనే అని పేర్కొన్నారు. భావితరాలకు ఆయన రచించిన రాజ్యాంగం, ఆయన చేసిన కృషి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ.. అందరికీ డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వారు, మహిళల హక్కుల కోసం ఆయన ఎంతగానో పోరాటం చేశారన్నారు. ఆయన జీవితం అందరికీ ఒక గొప్ప స్ఫూర్తి అన్నారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల స్వయం ఉపాధి పథకం రుణాలు మరియు ఉపకరణాల పంపిణీని జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే చేపట్టారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, జిసిసి స్టేట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఆర్డీఓ కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి సలీమ్ భాష, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, దళిత సంఘాల నాయకులు నారాయణస్వామి, ఎల్లన్న, సాకేహరి, కృష్ణమూర్తి, రామాంజనేయులు, డీవీఎంసీ మెంబర్ ఇమామ్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు దామోదర్ రెడ్డి, రామ్మోహన్, పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, వార్డెన్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం కింద

## రుణాలు, ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**-విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోంది : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



ల్యాప్‌ట్యాప్‌లను అందజేస్తున్న దృశ్యం



మెగా చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు, ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్‌లో ఉన్న డి.పి.ఆర్.సి. సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల స్వయం ఉపాధి పథకం రుణాలు, ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా జిల్లాలోని 12 మంది విభిన్న ప్రతిభావంతులకు ఎన్‌డిఎఫ్‌డిసి కింద 27 లక్షల 55 వేల రూపాయల రుణాలను పంపిణీ చేశామన్నారు. అలాగే డిగ్రీ, ఇతర వృత్తివిద్య కోర్సులు అభ్యసిస్తున్న 25 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు రూ.9.50 లక్షల విలువ చేసే ల్యాప్ ట్యాప్‌లను, నలుగురు బదిరులకు 58వేలు విలువైన టచ్ ఫోన్‌లను, 5మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.56 వేలు విలువ చేసే వీల్ చైర్‌లను పంపిణీ చేశారు. రుణాలను, ల్యాప్ ట్యాప్‌లను, టచ్ ఫోన్లను, వీల్ చైర్‌లను లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని నింపేలా నూతన కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో సమాన హక్కులు పొందేలా అన్ని అవసరమైన వనరులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం రుణాలు, ఉపకరణాలను అన్ని రకాలుగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు మొత్తం రూ.40 లక్షల విలువైన రుణాలు, ఉపకరణాలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని 12 మంది విభిన్న ప్రతిభావంతుల ఎన్‌డిఎఫ్‌డిసి కింద రూ.27 లక్షల 55 వేల రుణాలకు సంబంధించిన మెగా చెక్‌ను దివ్యాంగులకు జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి బి.వినోద్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమస్యలను పట్టించుకోని అధికారులపై అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీరామిరెడ్డి కార్మికులు నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 జయంతి సందర్భంగా సిఐటియూ నాయకులు, శ్రీరామిరెడ్డి కార్మికులు ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో శ్రీరామిరెడ్డి త్రాగునీటి కార్మికుల పెండింగ్‌లో ఉన్న జీతాలు,పిఎఫ్ చెల్లించాలని అధికారులకు విన్నవించిన స్పందన కరువు కావడంతో కార్మికులు సమ్మె బాట పడ్డారు..ఓ వైపు సమ్మె చేస్తూ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు..మరో వైపు త్రాగడానికి నీరు అందక గ్రామల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులకు ఏ మాత్రం కూడా ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయకపోవడం భాదకరమైన విషయం నేడు అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మా అవేదనను ఆయన ముందు నిరసన చేస్తూ మాసమస్యలను పరిష్కరించండి అని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కార్మికులకు అందాల్సిన 6నెలల వేతనాలు,30 నెలలపిఎఫ్ వెంటనే చెల్లించాలి,కార్మికుల సంఖ్య తగ్గించరాదు,త్రాగునీటి సంస్థలకు బడ్జెట్ కేటాయించాలి,కార్మికులపై కక్ష సాధింపులకు పాల్పడే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భవిత్ శ్రీరామిరెడ్డి యూనియన్ నాయకులు వన్నూరుస్వామి ,నరేష్, రాందాస్, చిత్తప్ప, నాగరాజ్, వెంకటేశులు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

### ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**


బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ట్రస్ట్ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి కోసం, దేశం కోసం బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్బంగా వైద్య చికిత్సకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న బాధితుడు కళ్యాణదుర్గం మండలంలోని తూర్పుకోడిపల్లి గ్రామానికి చెందిన వడ్డే నరసింహులు, భార్య అంజినమ్మలకు ట్రస్ట్ ఛైర్మెన్ బద్దేనాయక్‌తో పాటు ట్రస్ట్ సభ్యులు సురేష్, హరీష్ చందాలు వేసుకొని రూ.15వేలు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీస్ ఛైర్మెన్ సురేష్‌కుమార్, కార్యదర్శి హరీష్, కోశాధికారి అబ్దుల్ వాహబ్, ఉపాధ్యాయులు లక్ష్మన్న,రాము, చిరంజీవి, సురేష్, కోడిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

### స్వచ్ భారత్ మిషన్ జిల్లా ఐఈపి కోఆర్డీనేటర్ సునీత

**కణేకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**


అవగాహన కల్పిస్తున్న ఐఈపి జిల్లా కోఆర్డీనేటర్ సునీత

మండలపరిధిలోని ఉడేగోళం గ్రామ పంచాయితీని స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డీనేటర్ సునీత సోమవారం సందర్శించారు. గ్రామం నందు మురికి నీరు వ్యర్థాల నిర్వహణ, ఘన ద్రవవ్యర్థాల నిర్వహణ, చెత్త నుండి సంపదతయారీ కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, వ్యక్తిగత మురుగుదొడ్లను పరిశీలించారు. గ్రామంను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్లాప్ మిత్రులకు అందచేయాలని, ప్లాస్టిక్‌వస్తువులకు బదులుగా భూమిలో కరిగేపోయే వస్తువులను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారుతీ, పంచాయితీ కార్యదర్శి మారుతి, ఇంజనీరింగ్ సహాయకులు త్రినాథ్, స్వచ్ఛభారత్ రిసోర్స్ కో ఆర్డీనేటర్ దేవరాజు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, క్లాప్ మిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**శెట్టూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబు సూచన మేరకు శెట్టురు మండల కేంద్రము లో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, పూలమాల లు వేసి నివాళులు అర్పించారు, అలాగే అనంత ప్రజల ఆరాధ్య దైవం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. విగ్రహానికి పులమాల లు వేశారు. ఈ కార్యక్రమంలో. మండల కన్వీనర్ టి.ఆర్. తిప్పేస్వామి, పార్లమెంటు అధికార ప్రతినిధి పి. రామరాజు, మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్. సింగిల్ విండో ప్రెసిడెంట్ కనుకురు రంగప్ప చౌదరి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు నగేష్ యాదవ్, మాజీ సర్పంచ్ చట్టం రామాంజినేయులు, సర్పంచులు ఉరాల కుమార్, పెరుగు తిమ్మరాజు, కనుకూరు సత్యప్ప, డీలర్ బద్రి, రాము , వెట్టి తిప్పేస్వామి, ముచ్చర్ల పల్లి చిత్తప్ప, తిప్పేస్వామి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన ఆత్మహత్యాయత్నం

**గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

గుత్తి మండలంలోని మామడూరు గ్రామంలో యల్లప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన వివాదాస్పదంగా మారింది. తన కుమారునికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కేటాయిస్తామని తమతో ఎమ్మెల్యే సమీప బంధువు దాదాపు 3 లక్షల మేర డబ్బు తీసుకొని తదుపరి వేరే వ్యక్తికి కేటాయించారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. టిడిపి పార్టీకి క్రియాశీలకంగా దాదాపు మూడు దశాబ్దాల పాటు తాము పని చేసినప్పటికీ తమకు విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతోంది. కాగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. అధికార పార్టీకి తన సమస్యకి ఎలాంటి సంబంధం లేదని తాను ఎవరికి డబ్బులు ఇవ్వలేదని ఆయన అంటున్నారు. ఆయన భార్య మరో విధంగా మీడియాతో చెబుతున్నారు. వాస్తవాలు తెలియాల్సి వుంది.

## అయ్యప్ప స్వామి సేవలో మున్సిపల్ చైర్మన్


పూజల్లో మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో బెంగళూరు రోడ్ నందు ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన విషు పూజా కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి కరుణా కటాక్షం, చల్లని దీవెనలు పుర ప్రజల పైన ఉండాలని అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి, సునీత, నాగమణి, టీడీపీ నాయకులు వెంకటేష్ రెడ్డి, ఆలయ గురు స్వామి రవి ఠాగూర్, అర్చకులు, పవన్ కమిటీ మెంబర్లు కొండయ్య, నారాయణప్ప, శ్రీకాంత్ మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేయండి

### అధికారులకు మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య సూచన

**పరిగి ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అధికారుల సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేసే గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. పరిగి మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, పంచాయతీ కార్యదర్శి నారాయణ ఆధ్వర్యంలో అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం నిర్వహించిన గ్రామసభలో డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, ఎంఈఓ శేషాచలం, ఏవోఅస్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులుమాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు సిసి రోడ్లు విధులైట్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పరిష్కరించాలని వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మెరుగుపరచుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వైసిపి నాయకులు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దీపిక వైసిపి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు మింటు, శంకరయ్య,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**కంబదూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని కంబదూరు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకమునకు సచివాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు అండేపల్లి , కురాకులపల్లి గ్రామాల్లో కూడ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో కూడా ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన పేరు భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కావున అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతమ్మ, జడ్పిటీసీ గుద్దెళ్ల నాగరాజు, మండల కన్వీనర్ హనుమంత రాయుడు, పట్టణ కన్వీనర్ వెంకటప్ప, నీలి శంకరప్ప ,యువ నాయకుల గంగాధర, ఎంపీటీసీ సోమశేఖర్, మీ సేవవకుమార్ ,రామస్వామి, గోపి,ఎస్సీ సెల్ మాజీ జాయింట్ సెక్రెటరీ క్రాంతి కుమార్, వంటారెడ్డి పల్లి హనుమంత రాయుడు ,వెంకటేశులు, రవి, రాజు, లోకేష్, గంగాధర, నగేష్, సునీల్ కుమార్, ప్రవీణ్ , భరత్ ,తిమ్మరాజు, బ్రహ్మ, నరసింహమూర్తి పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ వైసిపి నాయకులతో కలిసి అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయ సాధనను ప్రతి ఒక్కరావలంబించాలని అంబేద్కర్ స్పూర్తితో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో దేవీపుత్ర ఆనంద్ లింగప్ప ఎసఫ్ వన్నూరు స్వామి తిప్పేస్వామి పవన్ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటాన్నిచిత్రీకరించి నివాళులు

**రామగిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



అరకు కాఫీతో అంబద్కర్ చిత్రం

భారత రాజ్యాంగ నిర్మాతగా సమాజ మార్గదర్శకుడిగా ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అరకు కాఫీలో ఒదిగించి ఘన నివాళులు అర్పించారు. సోమవారం పేరూరులో గల మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయులు శ్రీరాములు, ముందురోజే అంబేద్కర్ చిత్రాన్ని సుందరంగా అరకు కాఫీతో చిత్రీకరించారు. ఆ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు.

## సాంఘిక సమానత్వం కోసం అంబేద్కర్ కృషి

### వాల్మీకిసంఘం అధ్యక్షులు బండి


డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి తదితరులు

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**

సాంఘిక సమానత్వం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అహర్నిశలు ఎనలేని కృషిచేశారని నాడు ఆయన అందించినఫలితాన్ని ఏడు మనమందరం అనుభవిస్తున్నామని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కిష్టప్ప పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని కోటలో మారెమ్మగుడి వద్ద ఉన్న వాల్మీకి కళ్యాణమండపం ఆవరణలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కుల, మత, రాజకీయాల కతీతంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినాన్ని సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. మహర్షి వాల్మీకి సమాజ శ్రేయస్సు కోసం రామాయణాన్ని రచించినట్లే బాబాసాహెబ్ సమాజ మార్పు కోసం రాజ్యాంగాన్ని రచించారని ఆయన కొనియాడారు. అనంతరం న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన బాబాసాహెబ్ ప్రపంచ దేశాలను చుట్టి అందరికి ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించి నేడు సమాజంలో మనకు అన్ని హక్కులు కల్పించన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 నుండి 21వరకు పొందుపరిచిన పలు అంశాలు వాటి వల్ల సమాజానికి కలిగే ఉపయోగాలు రాజ్యాంగ నిర్మాణం కోసం వేసిన కమిటిలు, నాడు బ్రిటిష్ పరిపాలనలో జరిగిన అనర్థాలు తదితర అంశాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గొప్పతనాన్ని, రాజ్యాంగ విలువలను మననం చేసుకుంటూ బాబాసాహెబ్ అమర్‌హాయ్, బాబాసాహెబ్ ఆశయాలను కొనసాగించాలంటూ నినాదాలు చేస్తూ జై వాల్మీకి అంటూ నినాదాలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, అజయ్‌టైలర్ రఘు, పూజారి తిప్పయ్య, ట్రాక్టర్ తిప్పేస్వామి, మేస్త్రి మారెన్న, పైతోట ముత్తయ్య, పైతోట రఘు, సత్తి, పైగిరి హమాలి యూనియన్ సభ్యులు రుద్ర, సభ్యులు, లక్ష్మినారాయణ హమాలి యూనియన్ సంఘం ఉపాధ్యక్షుడు నాగరాజు, సభ్యులు బండి నాగరాజు, ఆ యూనియన్ సభ్యులు, మిత్రులు గాజుల భీమరాజులు పాల్గొన్నారు.

## పొలం పనులకు రమ్మని చెప్పి తల్లిదండ్రులు మందలించినందుకు యువకుడు ఆత్మహత్య

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**


ఆత్మహత్య చేసుకున్న అజయ్

మండల పరిధిలోని కల్యం గ్రామానికి చెందిన ఉడేగోళం సంజీవప్ప, నింగమ్మల కుమారుడు అజయ్ (17) ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు అజయ్ పదవ తరగతి చదువుకొని ఇంటర్ మధ్యలో ఆపివేసి పనికి పోతూ ఉండేవాడని, జేసిబి పనికి పోతానని తల్లిదండ్రులతో గొడవపడేవాడని, పొలం పనులకు రానని చెప్పేవాడని తెలిపారు. అయితే ఆదివారం సాయంకాలం 5గంటల సమయంలో తోటలో వేరుశెనగ కాయలు నింపడానికి తల్లిదండ్రులు రమ్మని చెప్పగా మీరు వెళ్లండి వస్తానని చెప్పి పొలం పనులకు పోకుండా ఇంట్లో ఉన్న గరండాకు చీరుతో ఉరివేసుకుగా తల్లిదండ్రులు పొలం వద్దకు వస్తానని చెప్పి రాలేదని, అతని మామను వెళ్లి చూడమని చెప్పారన్నారు. ఇష్టం లేక క్షణికావేశంలో ఉరివేసుకొని చనిపోయినాడని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై చెప్పారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


టిడిపి నాయకులు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వైకాపా నేతలు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో సోమవారం పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు రోడ్డులో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో కూటమినేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అదేవిధంగా వైకాపా ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సర్కిల్‌లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జబ్బార్‌మియా, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఓబులేసు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో, పెన్షన్ల సంఘం కార్యదర్శి కుల్లాయిబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు., జైభీమ్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో యువకులు భారీ ర్యాలీ చేశారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. గుత్తి మండల నూర్‌బాష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబెడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం కొండాపురం పంచాయతీ సర్పంచ్ మల్లెల వనిత

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, విద్యావేత్త, సమాజంలో అసమానతలు తొలగించేందుకు అట్టడుగు వర్గాలను చైతన్యం చేసేలా కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని బ్రహ్మసముద్రం మండలం కొండాపురం గ్రామపంచాయతీ కోనాపురం గ్రామంలో టీడీపీ నాయకులు అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మల్లెలవనిత మాట్లాడుతూ అంబెడ్కర్ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను తొలగించి అందరూ సమానంగా జీవించాలని అందుకు విశేషంగా కృషి చేశారని అదే స్పూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అంబెడ్కర్ ఆశయాలను ముందు తరాలకు తెలపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిలమత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరులోని గ్రంథాలయంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దళితుల ఆశాజ్యోతి, ఆరాధ్యదైవమని, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త, భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి న్యాయశాఖమంత్రిగా, రాజ్యాంగకర్త అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు గంగాధర్, లక్ష్మీనారాయణ, నరసింహ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**లేపాక్షి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మండల కేంద్రమైన లేపాక్షిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని నంది విగ్రహం నుండి స్థానిక బస్టాండ్ వరకు ఊరేగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆదినారాయణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు నారాయణప్పలు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, న్యాయ రంగాల్లో అపార జ్ఞానశీలి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి రాజ్యాంగ రూపకర్తగా ఆజన్మాంతం నిలిచిపోతారన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి అన్ని వర్గాల సమసమానత్వాన్ని నిలిపిన మహనీయుడని ఒక్క భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచం చేత మన్ననలను పొందిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ నరసింహులు, నరసప్ప, మద్దిపి అశ్వత్థప్ప, నాగరాజు, టైలర్ మూర్తి, ఆశ్వత్థప్ప, కదిరప్ప, మారేష్, పెద్ద గంగాధరప్ప, అన్నప్ప ,అంజనప్ప, చంద్ర, శివప్ప, వెంకటరాముడు, పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో :** లేపాక్షిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్‌నిస్సార్, మండల ఉపాధ్యక్షుడు అంజినరెడ్డిల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైకాపా నాయకులు చలపతి, మల్లన్న, మాధవరెడ్డి, నరస, జనార్ధన్, ఆటో నారాయణ, నాయనపల్లి తిప్పన్న, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

### -టిడిపి మండల కన్వీనర్ జయప్ప

**లేపాక్షి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టిడిపి మండల కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన మహా వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, బయన్నపల్లి రవి, అన్నప్ప, అంగడి అంజిలతో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### -జయంతి వేడుకల్లో పాల్గొన్న సిఐ బోయ శేఖర్

**గోరంట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్థానిక సిఐ బోయ శేఖర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఘన చరిత్ర గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే వెంకటరాముడు, నారాయణస్వామి, గోరంట్ల మండలం అధ్యక్షులు సాకే నరసింహులు, సాకే సురేష్, సాకే కిష్ట, సాకే రమేష్, సాకే గంగాద్రి, నాగరాజ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం, బైక్ ర్యాలీ, నివాళి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. మొదటగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి జై భీమ్, జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేయడం జరిగింది. అంతేకాకుండా విగ్రహం వద్దకు వచ్చిన అంబేద్కర్ అభిమానులకు ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అద నపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ.. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కలగలిపిన దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ చూపిన మార్గమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగో పాల్ మాదిగ, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నాగ భూషణ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్య క్షులు వై.రామన్న, రి.వెంకటే శులు, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, యువ నాయకులు ఓబులేసు, సోమలదొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో ఘనంగా బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ జయంతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఏళ్ల క్రితమే భారతదేశ గొప్ప తనాన్ని నలుదిశలా చాటేం దుకు ప్రయత్నిం చిన మహా మనిషి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి కొనియాడారు. స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ భీం రావు అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబెద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం వారు మాట్లాడు తూ..ప్రపంచ దేశాలు సైతం భారత రాజ్యాంగాన్నే అనుసరిస్తున్నాయంటే అది అంబేద్కర్ గొప్పతనమే అన్నారు. హక్కులు, స్వేచ్ఛ గురించి ఏనాడో ఆయన రాజ్యాంగంలో లిఖించారని, ఇన్నాళ్లైనా అవి మనం అనుసరిస్తున్నా మని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు. ఏవో.శ్రీ నాథ్, జాతీయ సేవ పథకం పిఓలు జి.ఆనంద్ బాబు, యస్.పురుషోత్తం, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 134వ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో డాక్టర్ బిబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ.. లెజండరీ వ్యక్తి అంబేద్కర్ అని అతడు అణగారిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జయలక్ష్మి, విష్ణుప్రియ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌కి ఘన నివాళులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 134 వ జయంతి మహోత్సవ ముల సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ సర్కిల్ లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఏ.పి.యస్.సి, యస్.టి. ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, శాంతి ముని, ప్రకాశ్ బాబు, సునీల్ కుమా ర్, స్వరూప్, నరసింహులు, రామంజినమ్మ ,ఆంజనేయులు, మనోహర్, నాగరాజు, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## మానవాళి స్వేచ్ఛ హక్కులకు దిక్సూచి బిఆర్ అంబేద్కర్ - ఘనంగా 134వ జయంతి రితిది సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మానవాళికి స్వేచ్ఛ, హక్కులను కల్పించిన గొప్ప మహనీయుడు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ ముందున్న ఆయ న వవిగ్రహానికి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుండి పోతాయాన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పోరాట సమితి, బహుజన వేదిక వ్యవస్థాపకులు పసులూరి ఓబులేసు. చంద్ర చెర్ల హరి, శంకర కుళ్లాయప్ప, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హను మంతు, జేఏసీ నాయకులు రామకృష్ణ. రాకెట్ల సూర్యనారాయణ, వెంకటేశు, నారాయణ స్వామి, రామాంజనేయులు, బాల నారాయణ, సురేష్, సాగర్, లక్ష్మయ్య, గోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఎంపి అంబికా లక్ష్మినారాయణ చేతులు మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అనంతపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోనే ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య సహాయం దిలీళినీ కింద నవోద య కాలనీకి చెందినటువంటి కె.నయిముద్దీన్ రూ. 203453 చెక్ రూపంలో ఎంపి అంబిక లక్ష్మినారాయణ చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. వైద్య ఖర్చులకు సహాయం చేసినటువంటి సిఎం నారాచంద్రబాబునాయుడుకి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మినారాయణకి నేను నా కుటుంబం ఎప్పటికి రుణపడి ఉంటామని తెలియజేశారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు సహాయం చేయ డం, అండగా నిలవడం ప్రభుత్వాల గొప్పదనం అని ప్రజలు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారునికి అందజేస్తున్న ఎంపి

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగర పాల క సంస్థ కార్యాలయంలో సోమ వారం రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డితో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజం మార్పు కోసం పేదరిక నిర్మూలన కోసం బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం కోస ం ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారన్నారు. గ్రామీ ణ ప్రాంతాల్లో అంటరానితనం కులవివక్ష కు వ్యతిరేకంగా సమానత్వం వెట్టి చాకి రి విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూష ణ్, సాకే చంద్రలేఖ, రహంతుల్లా, రాజేశ్వరి,ఈఈ షాకిర్ హుస్సేన్, వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పి స్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు

## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీశ్రీ డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, భారత రాజ్యాంగాన్ని రచించి సామాజిక సమానత్వానికి డా.బి. ఆర్.అంబేద్కర్ బలమైన పునాది వేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువ లను నిలబెట్టుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ యువతకు పిలుపునిస్తూ అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను అధ్యాయనం చేసి వాటిని అనుసరించడం ద్వారా మన సమాజాన్ని మరింత న్యాయ సమ్మెతంగా తీర్చి దిద్దవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, పసుపుల శ్రీరామిరెడ్డి, డిసి బాబు, నాయీబ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ, బిసి నాగేంద్ర, మాసుల్ చంద్రమోహన్, కుళ్లాయప్ప, ఎరిస్వామి, బిజెపి మండల కన్వీనర్ ఓబిరెడ్డి, చిన్న ఆంజినేయులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## ఆయుర్వేద వైద్యుల కార్యవర్గం ఎన్నిక

అనంతపురం వైద్యం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఆయుర్వేద వైద్యుల నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది నగరంలోని అలెగ్జాండర్ గ్రౌండ్ హోటల్లో ఆయుర్వేద వైద్యుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వేముల భాను ప్రకాష్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి రాజేష్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూది మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఆయుర్వేద వైద్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న అసోసియేషన్ చైర్మన్ డా. వేముల భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆయుర్వేదం ని ప్రపంచా నికి పరిచయం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగా చేస్తున్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయడం పై దృష్టిసారించా లని,ఆయుష్ కి క్లినికల్ ఎస్టాబిష్మెంట్ యాక్ట్ ని త్వరగా ఏర్పాటు చేయడం ద్వారా ఆయుష్ టూరిజం ,ఫీరీయింబర్సు మెంట్ సౌకర్యం,నకిలీ వైద్యులు ని అరికట్టడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం లో ఆయుర్వేద చికిత్సలు ని చేర్చడం హర్షనీయం. దానికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరగా కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. బి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదం తో పాటుగా ఆయుర్వేద వైద్యులను కాపాడుకోవలసిన భాధ్యత సమాజం పై ఉన్న ద న్నారు. విలేజ్ క్లినిక్స్ లో ఆయుర్వేద వైద్యులకి అవకాశం కల్పించడం పై ప్రభుత్వం పరిశీలిస్తూ ఉంది. దీనిపై మంత్రి ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. దీని కోసం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులుతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం ఏర్పాటు చేసాము అన్నారు. ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంట్ , ఆయుర్వేదం పై సానుకూల స్పందన కలిగి, ఆయుర్వేదం ని ప్రజలోకి తీసుకొని వెళ్ళేటట్లు ప్రణాళికలు సిద్ధం చేసేటట్లు అసోసియేషన్ కృషి చేయాలని కోరారు.నకిలీ వైద్యులు పై ప్రభుత్వం చర్యలు తీసుకునే విదంగా సమస్యను గతంలో అసోసియేషన్ తరుపున ఆరోగ్య శాఖా మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో ప్రభుత్వం టాస్కోర్స్ ఏర్పాటు చేశారన్నారు. పూర్తిగా ఈ నకిలీలను అడ్డుకోవడానికి రాష్ట్ర చట్టాలు ని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా సి. హెచ్. రవికుమార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు కి వివరించారు. రాష్ట్ర సెక్రటరీ మరియు ప్రోగ్రాం కన్వీనర్ డా. అశోక్ వర్ధన్ షిండే మాట్లాడుతూ నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టం అఫ్ మెడిసిన్ చట్టం 2020 మార్గదర్శకాలు ప్రకారం ఆయుర్వేద వైద్యులకి అవకాశం కల్పించిన 58 సర్జరీస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జి. వో విడుదల కోసం ఆయుష్ కమీషనర్ కి అసోసియేషన్ తరుపున కోరగా దానికి సంబంధించిన ఫైల్ ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైంటిఫిక్ కార్యక్రమం లో తిరుపతి ఎస్. వి. ఆయుర్వేదిక్ కాలేజ్ ,కాయచికిత్స డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. జ్ఞాన ప్రసూన్న వాతవ్యాధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అనంతపురం జిల్లా నూతన యూనిట్ ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా డా కె. వరప్రసాద్, ఉపాధ్యక్షులు గా డా జి. ఆర్. రత్న చిరంజీవి, డా. జి. కృష్ణవేణి, డా సీబ నగేష్ గుప్త ,ప్రధాన కార్యదర్శి గా డా. షేక్. ముస్తాద్ అహ్మద్ కోశాధికారిగా డా. కె. మాధవి తో పాటుగా మిగతా రాష్ట్ర కమిటీ ని నియమించారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. ఎన్. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం తో ఆయుర్వేద పురోభివృద్ధికి అసోసియేషన్ కృషి చేస్తామన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతి, దళిత సంఘాల నాయకులు బికేఎస్ ఆనంద్, పంచాయతీ కార్మికులు ఎర్రగొండ, సుధాకర, నాగేంద్ర, తోపాటు పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి బండారు నాగరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండారు నాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థిక సామాజిక న్యాయ రాజకీయ రంగాల్లో సమన్యాయం చేశారన్నారు. ఆయన కలలు కన్నా ఆశయాలను యువత ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తో పాటు సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనరవరికూటి కాటమయ్య,నగర అధ్యక్షులు బండారు కుళ్లాయప్ప సింగనమల ఇన్చార్జి మారుతి, జయరాం, నాగలింగ, రెడ్డిపల్లి రామ్మోహన్, భరత్.అనిల్ తదితరులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న యువకులు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయం సమీపాన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మండల టిడిపి కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ సర్పంచులు ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ తోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ కే వెంకటేష్, డీలర్ జింక శివ,ఓబన్న, గాంధీనగర్ వరికుటి కుళ్లాయి రాజ్, భాస్కర్ నాయక్, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన టిడిపి నాయకులు

## ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 14 ప్రభాత వా ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలో అందరికీ చదువుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని లెజెండరీ వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన అణగారిన వర్గాలకోసం అహర్నిశలు శ్రమించారు అని, విశ్వ మేధావి అయిన భారతరత్న అంబేద్కర్ జయంతిని భారతదేశంలోనే కాదు ప్రపంచ దేశాలన్నీ మరియు ఐక్యరాజ్య సమితి కూడా ఈ వేడుకలను నిర్వహిస్తోందని ఎలాంటి సమస్య వచ్చిన మన భారత రాజ్యాంగం మార్గం చూపుతోందని అలాంటి రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించి రాజ్యాంగా నిర్మాత అయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ దీప్ కిరణ్ రెడ్డి కార్యదర్శి జి. ప్రిసిల్లా, శివ, సభ్యులు జి .నందిత మహేంద్ర , షేక్ చాందిని ,ఈరమ్మ వాసంతి, బోయరాశి, సుశీల ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంబేదక్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తన్న దృశ్యం

## చదువే దేశ భవిష్యత్తుకు పునాది ..మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 14 ప్రభాతవాచ్ఛదువు దేశ భవిష్యత్తుకు పునాదిగా మారుతుందని డాక్టర్ అంబేద్కర్ అన్న మాటలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు అన్నారు. భారతరత్న శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన సందర్భ ంగా ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం లోని ప్రిన్సిపల్ ఆఫీసు నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ సరళ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్లు డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ నిహారిక, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పునర్ జీవన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




అంబేద్కర్ ఫోటోకు నివాళులర్పిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో సోమవారం రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడిపి నాయకులు ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు జిల్లా పరిషత్ ఎదురుగా ఉండే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు మాట్లాడుతూ.. సమాజంలో అట్టుడుగు వర్గాల వెనుకబాటుతనాన్ని రూపు మాపేందుకు చదువే శక్తివంతమైన ఆయు ధమని భావించి, అంతరాలు లేని భారతీయ సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, దళిత, బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం - జెవివి రాష్ట్ర నాయకులు సాకే.భాస్కర్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్ తెలియజేశారు. జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని జెడ్పి హాల్ దగ్గర గల ఆయన విగ్రహానికి పూల పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ కలలుగన్న కుల రహిత, మూఢాచారాలు లేని సమాజ నిర్మాణం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. బడుగుల ఆత్మ గౌరవం నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసం నింపడానికి అంకితభావంతో కృషి చేయాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు గాంగే నాయక్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం. రామిరెడ్డి, కె.వీరరాజు నాయకులు తిరుపాలు, ప్రసాద్ రెడ్డి, రామకృష్ణ ముత్యాలు, లక్ష్మినారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి సాధించాలి - పండుగ వాతావరణంలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు



అంబేద్కర్ విగ్రహానికి పూలమా లల తో నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు



అంబేద్కర్ వేశాదారణ తో ఆయన జయంతోత్సవాల్లో చిన్నారి

పామిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సమానత్వం స్వేచ్ఛ సోదరభావం వంటి సిద్దాంతాలపై ఆధారపడే నూతన సమాజానికి బాటలు వేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ అభివృద్ధి సాధించాలని పలువురు పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతోత్స వాలను పురష్కరించుకుని సోమవారం పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడచూసినా అధికారులు, రాజకీయపార్టీలు, దళిత, ప్రజాసంఘాల నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలను పూలమాలలతో నివాళులు అర్పిస్తూ కేకలను కట్‌చేసి జరుపుకున్న సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అణగారిణ కులంలో జన్మించి ఉన్నత విద్యనభ్యశించిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలిచాడన్నారు. దనికులు పేదలు అందరూ సమానమేనని కుల మత వర్గ బేధాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందుపరిచి అందరి జీవితాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచిపోయిన అంబేద్కర్ మహనీయులు అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తోందని దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఆయన ఒకరని తెలిపారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి దిశగా పయనించాల్సి న అవసరం ఎంతైనావుందని వెల్లడించారు. ఇదిలావుండగా ఎద్దులపల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్, మహాత్మాజోతీరావుపూలే విగ్రహాలను ఆవిష్కరించగా డాక్టర్ అంబేద్కర్ వేశాదారణతో ఓ చిన్నారి అంబ్కేదర్ జయంతోత్స వాల్లో పాల్గొని అంబేద్కర్‌ను అనుకరించటం పలువురిని ఆకట్టుకుంది. తహశీల్దార్ శ్రీధరమూర్తి, సిఐ యుగంధర్, ఎంపిడిఓ తేజోష్ణ, బిఎస్పీ నాయకులు వెంకటయ్య, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ, బోయ శేఖర్, యువనాయకులు రవి, వైసీపీ నాయకులు అనీల్‌కుమార్‌రెడ్డి, మునగల రంగనాయకులు, సల్లుబాయ్, జనసేనపార్టీ నాయకులు ధనుంజయ, బిజేపి నాయకులు అంజినాయక్, కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సి.సుంకన్న, కుమ్మరి లాలెప్ప, గ్రామపంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ అంబేద్కర్ - వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి - అంబేద్కర్ జయంతోత్సవాల్లో ముగ్గుల పోటీ విజేతలకు చీరల పంపిణీ

పామిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించి ఎనలేని సేవలు అందించిన ఆదర్శప్రాయుడు డాక్టర్ అంబేద్కర్ అని వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జాతీయరహదారి ప్రక్కనున్న అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ అంబేద్కర్ జయంతోత్స వాలను పురష్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు యువతులు దాదాపు 50 మంది వేసిన రంగురంగుల ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి అంబ్కేదర్ అందించిన రాజ్యాంగం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం అన్నారు. స్వేచ్ఛ సమానత్వం సిద్దాంతాన్ని బలంగా నమ్మిన అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలను అందించాడన్నారు. భారత ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా హిందూకోడ్ బిల్లును ప్రవేశపెట్టిన అంబేద్కర్ సహచర మంత్రులు ఎవ్వరూ సహకరించకపోవటం కారణంగా తన మంత్రి పదవిని త్యజించాడని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు నక్కల రామాంజనేయులు, వీరప్రతాఫ్, సందీప్‌కుమార్, గూలిపాలేం నరేంద్ర, మునీంద్ర, రాజు, సర్వేష్, నాగేంద్ర, గూలిపాలేం రాజు, శరత్, సూరి, నక్కల నవీన్, గోపాల్, హరిబాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో విజేతైన యువతికి చీరల పంపిణీ చేస్తున్న దృశ్యం.

## పాలస్తీన జెండాతో ర్యాలీ చేసిన వారిపై చర్యలు తీసుకోండి - బిజెపి నేతల డిమాండ్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వక్ఫ్ బోర్డు సవరణకు వ్యతిరేకంగా అనంతపురం నగరంలో పాలస్తీనా జెండాను ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం అనంతపురం నగరంలో మైనార్టీలు నిర్వహించిన ర్యాలీలో కొందరు పాలస్తీన జెండాను ప్రదర్శిస్తూ దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారని వారిపై దేశ ద్రోహ చట్టం కింద చర్యలు తీసుకోవాలని నగర డిఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. పార్లమెంట్‌లో వక్స్ వసరణ చట్టానికి ఆమోదమైన తర్వాత ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. ర్యాలీ నిర్వహణ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు సందిరెడ్డి శ్రీనివాసులు, రత్నమయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, లక్ష్మిదేవి, కిరణ్‌గౌడ్, లలిత్‌కుమార్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఏపి ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం నేతలు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కోర్టు బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎరుకుల వెంకటరాముడుని ఏపి ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాకే చిరంజీవి మాట్లాడుతూ.. వంద సంవత్సరాల బార్ అసోషియేషన్‌లో వరుసగా మూడు సార్లు బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఘనత వెంకటరాముడుకి మాత్రమే దక్కడం, అభినందనీయమన్నారు. జాతికి గుర్తింపును తీసుకొచ్చేలా వెంకటరాముడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు రాజునాయక్, అడ్వకేట్ సాకే గంగాధర్, చల్లా నాగార్జున, దళిత సంఘం నాయకులు బాలాంజినేయులు, రాజశేఖర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటరాముడుని సన్మానిస్తున్న సాకే చిరంజీవి


పబ్లిక్ నోటీస్

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిస్టర్ నెం. ABC.CS/006/2015

H.O.ABCCS Endowment Commissionerate Campus Gollapudi, Vijayawada-521225, PH:0866-6650307

B.O.ABCCS, #5-305, Ground Floor, 2nd Road, Georgepet, ANANTHAPURAMU - 515 001. Ph: 08554-224742

| క్ర.సం. | పేరు | ఆస్తి వివరములు |
| --- | --- | --- |
| 1. | Kallur Maheedhar Kumar, S/o M.B. Koteswara Rao GL.No. A-93552 D.no. 1-2-927, Balaji Nagar, Somnath Nagar Extension, Anantapur Ph.no. 9440044474 | The Property an extent of 132.22 Sq yards of house site along with RCC roofed ground and first floor residential building therein, Sy.no 125/1B, Plot no. 7, Ward no.1, Asst. no. 1001052868, D.no. 1-2-927, R.K.Nagar, Opp. Kodanda Ramalayam Temple Road, Anantapur Town, Anantapur Municipal Corporation area, Anantapur District, Value Rs. 60.06 lakhs |

తేది : 14-04-2025

సం/- 9649874742, 9281029472

04ATP14_04ATP14.qxd 14-04-2025 PM 10:28 Page 1



# చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## వంద రోజుల్లో ఈ లైనింగ్ పనులు పూర్తి చేసి కృష్ణ జలాలు అందిస్తాం - హంద్రీనీవా లైనింగ్ పనులు పూర్తయితే 2800 క్యూసెక్కులు నీరు అందుతుంది - రూ.425 కోట్లతో హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఇరిగేషన్ అధికారులు



వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్త చెరువు, ఏప్రిల్ 14. ప్రభుతవార్త

హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపి చివరి ఆయకట్టు రైతాంగానికి సాగు నీరు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామ సమీపం లో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లా డుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేశార ని గుర్తు చేశారు .కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఇరిగేషన్ ప్రాజెక్టులకు తిరిగి పెద్దపీట వేసి రైతుల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ మన్నారు అందుకనుగుణంగా రూ 2వేల కోట్లతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు జిల్లా వరకు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేసే విధంగా బృహుత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ అన్నారు. పుట్టపర్తి నియో జకవర్గంలో సుమారు 68 కిమీ లో వరకు రూ.425 కోట్లతో ఈ లైనింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇవి పూర్తి అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీ నీవా కాలువ ద్వారా 40 టీఎంసీలు నీళ్ల లభించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం 1200 క్యూసెక్కులు నీరు మాత్రమే అందుతున్నా యని ఈ లైనింగ్ పనులు పూర్తి చేసుకుంటే ఈ ప్రాంతానికి సుమారు 2800 క్యూసెక్కులు నీరు తీసుకోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లు కృష్ణా జిల్లాలతో నింపితే ఈ ప్రాంతమంతా మరో కోస్తాంంధ్రగా మారుతుందని తెలిపారు. రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడు తూ, వెనుకబడిన ప్రాంతం ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు ఒక వరమన్నారు. దేశంలో రాజస్థాన్లోని జై సల్మేర్ తర్వాత అత్యంత కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లా లో సుమారు 19 సార్లు కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందుల్లో పడ్డారని తెలిపారు ఈ ప్రాంతంలో రక్తం సులువుగా దొరుకుతు ందేమో కానీ నీటి చుక్క దొరకడం చాలా కష్టమన్నారు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎంతో దూర దృష్టితో ఆలోచన చేసి రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో హంద్రీనీవా ప్రాజెక్టు సృష్టికర్త అన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రాయలసీమ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని వెనుక బడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజి ల్లాలు తీసుకొచ్చి ఈ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి పేరుగాంచిన కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి దక్కుతుందన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తిపోతల పథకాలు కలిగిన ప్రాజెక్టు హంద్రీ నీవా మాత్రమే అని పేర్కొన్నారు. 40 టీఎం సీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు ద్వా రా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 2800 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం దన్నారు. ఈ లైనింగ్ పనులు జులై 10 లోపల పూర్తి చేస్తే వచ్చే సెప్టెంబర్ మాసంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న చెరువులకు నీళ్లు ఇచ్చి రైతాం గాన్ని ఆదుకుంటామని తెలిపారు ఈ పనులను అత్యంత నాణ్యంగా చేపట్టా లని కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా ఈ లైనింగ్ పనులు చేపట్టే క్రమంలో భాగంగా రైతులు పొలాల్లోకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేం దుకు కాలువలోపై బ్రిడ్జిలు నిర్మించాలని రైతులు తరఫున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు కాంట్రా క్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ తాజా స్వరూప్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ వి ఆర్ ఎండి రాయల్ రఘు వైస్ ప్రెసిడెంట్ రఘురామరాజు డైరెక్టర్ కృష్ణయ్య కాంట్రాక్టర్ అనూప్, డి ఎ శ్రీనివాస్ జై ప్రసన్న మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు టిడిపి జిల్లా ఉపా ధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, పొతు లకుంట టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి వెంకట్ నారాయణ ఈశ్వర్‌రెడ్డి మాజీ ఎంపీటీసీ సుధాకర్ కంపెనీ ప్రతినిధులు సయ్యద్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువు, బుక్కపట్నంలో అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా కొత్తచెరువు,బుక్క పట్నం లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు, ఎస్సీ సంఘాల నాయకు లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానికులు ఏర్పాటుచేసిన కేక్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు,బుక్క పట్నం కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,ఎస్సీ ,ఎస్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

మడకశిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభి షేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బానిస సంకెళ్లను తన రాతలతో భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి, అంటరానితనాన్ని వెంటపడి తరిమిన గొంతు కుల నిర్మూలన కురుక్షేత్రంలో పిడికిలి బిగించి పోరాడిన శక్తి, మతం కంటే మానవత్వం గొప్పదని చెప్పిన వ్యక్తి, పేదరికంలో మగ్గిపోతున్న లక్షలాదిమంది వైపు నిలబడిన సైన్యం, బడుగు జీవుల పాలిట నిలువెత్తు ధైర్యం, స్వేచ్ఛ సమా నత్వం సోదర భావం వంటి సిద్ధాంతాలపై ఆధారపడే నూతన సమాజానికి బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీ ఎనారాయణ, టిఎంటయూసి మడకశిర అధ్యక్షుడు రాజు, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, నాగేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్, తెలు గు యువత తిమ్మరాజు, మార్కెట్ బాబు, గంగాధర్, నాగరాజు, శంకర, రమేష్, లాయర్ మారుతి, రవి, నారాయణ, మంజు నాథ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# భావితరాలకు అంబేద్కర్‌ను పరిచయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

## - భారత దేశ సిద్ధాంతమే భిన్నత్వంలో ఏకత్వం - మతాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్న వైఎస్.జగన్ - అంబేద్కర్ జయంతి వేడుకల్లో కదిరి ఎమ్మెల్యే కందికుంట



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద క్రర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాంఘీక సంక్షేమ వసతి గృహంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంక ట ప్రసాద్ రాజ్యాంగంపై పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. రాజ్యాంగ నిర్మాత ఎవరు, రాజ్యాంగం మన దేశానికి పరిమి తమా, అంటరా నితనం తదితరప్రజలను విద్యార్థులను అడిగారు. విద్యార్థులు ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడంతో ఎమ్మెల్యే వారి ని అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భావితరాలకు అంబేద్కర్ ను పరిచయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంబేద్కర్ ఆశ యాలకు అనుగుణంగా దేశం ముందుకెళ్తోందన్నారు. భారతదేశ సిద్ధాంతమే భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. గత వైసిపి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని వైఎస్.జగన్ తుంగలో తొక్కారని ఆరోపించారు. కుల, మతాలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మోసాలను తల్లిదండ్రు లకు తెలపాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యా ర్థుళతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి, బిజెపి రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌బాబు, టిడిపి పట్టణ అధ్య క్షులు డైమండ్ ఇర్ఫాన్, జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్, ఏఎస్ డబ్ల్యూ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి రెడ్డి బాలాజీ, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించటమే చంద్రబాబు లక్ష్యం

## అంబేద్కర్ భవన్ నిర్మిస్తాం - అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రభుత్వవిప్ కాలవ శ్రీనివాసులు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ



అన్నదానం చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

ఆర్థిక అసమానతల్లేని సమాజ నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వ ంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. దేశానికి లిఖిత రాజ్యాం గాన్ని అందించిన మహనీయులు బిఆర్ అంబేద్కర్ కలలు కన్న ఆశయ సాధనకు ముఖ్యమంత్రి అమల్లోకి తెచ్చిన పి4 విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సమాజంలో అత్యంత వెనుకపడ్డ బడుగు, బలహీన వర్గాల ను అభివృద్ధి బాటలో నడిపించాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. రాయ దుర్గంలో సోమవారం జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్స వాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ మేధావుల్లో అగ్రగణ్యులు, దళిత ముద్దుబిడ్డ జయంతి వేడుక లను టిడిపి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహి స్తోందన్నారు. ఆర్థిక అంతరాలు సమాజ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. పేర్లు, కులా లు, మతాలు వేరైనా అందరూ మనుసుల మేనని, సాటి మనిషిని ప్రేమిం చాలనే భావన సమాజంలో కల్పిస్తూ అంతరాలు పూర్తిగా నిర్మూలించటానికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బలహీనవర్గాల స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు పూర్వవైభవం తీసుకురావటం జరిగిందన్నారు. బడుగులకు మేలుచేసే ప్రభు త్వం ఏపిలో చంద్ర బాబు నాయకత్వంలో పని చేస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు, సామాజిక అంతరాలు తొలగించటానికి అంబేద్కర్ ఆలోచనలన్నీ ప్రభుత్వం తూచా తప్పక పాటిస్తోందన్నారు. పేదరికంలేని సమాజ నిర్మాణా నికి దోహదపడే పి4 విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతున్నదన్నారు. సమాజం నుండి ఆర్థికంగా బాగుపడ్డ వ్యక్తులు, సంస్థలు సమాజ శ్రేయస్సు కోసం దాతృ త్వంతో ముందుకొచే వారి సహాయ ,సహకారాలతో రాబోయే మూడు నాలుగేళ్లలో కనీసం 20లక్షల కుటుంబాల నఉ పేదరికం నుండి బ యటకు తీసుకు రావాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంద న్నారు. అలాగే పట్టణం లోని అంబేద్కర్ విగ్రహంతో పాటు అంబేదనకర్ భవన్ కూడా తప్పక నిర్మించి తీరుతాననని భరోసా ఇచ్చారు. గత టిడిపి ప్రభు త్వంలోనే తాము మంత్రిగా ఉన్నప్పుడు రూ.కోటి నిధులు మంజూరు చేయి ంచిన తరువాత వచ్చిన వైకాపా విస్మరించిందన్నారు. అందుకు మున్సి పాలిటి లోను అనుమతులు తీసుకుని తదుపరి జిల్లా కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు. అంబేద్కర్ భవనం నిర్మాణం బాధ్యత తాను తీసుకొంటా నన్నారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి పట్టణంలో కొత్త అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గం ఇన్‌చార్జ్ కరేగౌడ మంజునాథ, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - పలు పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు - జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా జరిగాయి. ఊరూ వాడా అన్న తేడా లేకుండా డిజెలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహిస్తూ యువకులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప విద్యావేత్తగా ఎదిగి రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా దళితులకు పెద్దపీట వేస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతోందన్నారు. అలాగే పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు వేడుకల్లో పాల్గొని అంబేద్కర్‌ను స్మరించుకుని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బెంకొట్టాలలో అంబేద్కర్ యువజన సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించి న స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. అంతకుముందు ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, కౌన్సిలర్ విద్యారాణి, వార్డు ఇంచార్జ్ కెవెల్ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ అంజి, నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**వైసిపి ఆధ్వర్యంలో :** మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిపి అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో చికెన్ జగ న్, మహేంద్ర పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కసాపురం గ్రామం లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించా రు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయ కులు కెవెల్ స్వామిదాస్ ఆధ్వర్యంలో పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**బిజెపి ఆధ్వర్యంలో :** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో రాజ్యాంగాన్ని మారుస్తామని అంబేద్కర్‌ను అవమానపరిచారని గుర్తు చేశారు. నేడు బిజెపి ప్రభుత్వం అంబేద్కర్‌ను గౌరవించి భారతరత్న ప్రధానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిమి రామాంజనేయులు, నారాయణరెడ్డి, గుర్రం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు బాగా చదువుకోవాలి

## - ఆరోగ్యంగా ఉండాలి.. క్రీడలు ఆడాలి - భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ - ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం I, 2ని తనిఖీ చేసి విద్యార్థినీలు, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్





విద్యార్థులతో కలిసి భోజనం తింటున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జెసి శివ నారాయణ శర్మ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

విద్యార్థినీలు బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్‌లో గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం 1, 2ని జాయిం ట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వయంగా ప్లేట్ పెట్టుకొని వడ్డించుకుని విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అక్కడున్న రెండు బాలికల వసతి గృహాల్లో చెరొక వసతి గృహంలో విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినీలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలని, క్రీడలు ఆడాలని, ప్రతి రోజు న్యూస్ పేపర్ చదవాలన్నారు. ప్రతిరోజు డైరీ రాయాలని సూచించారు. ఇక్కడ చదివింది ఐదు, పదేళ్ల తర్వాత మీకు గుర్తుంటుందని, భవిష్య త్తులో బాగా ఉపయోగపడుతుందని, అందరూ బాగా చదువుకో వాలని, అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. 18 సంవత్సరాల లోపల ఎవరూ పెళ్లి చేసుకోరాదని, ఎవరి కైనా పెళ్లి చేసుకోవాలని ఇంట్లో వాళ్ళు చెబితే వెంటనే వార్డెన్ కి తెలియ జేయాలని, అప్పుడు మేము ఏం జరిగిందని తెలుసుకుని మీకు అవసరమైన సహాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో విద్యార్థినీలు జాబు ఎక్కడ వచ్చినా, మంచి ఉద్యోగం ఎక్కడ దొరికినా వెళ్లాలని, మంచిగా కష్టపడి పని చేయాల న్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తు కోసం ఇప్పుడే నుంచే ప్రణాళిక వేసుకొని చదువుకోవాలన్నారు. హాస్టల్స్ లో అవసరమైన అదనపు టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ జెడిని ఆదేశించారు. అంతకుముందు విద్యార్థినీలతో జిల్లా కలెక్టర్ సరదాగా మాట్లాడారు. వారిలో స్ఫూర్తినింపారు. మీరు ఎప్పటి నుంచి హాస్టల్ లో ఉంటున్నారు, ఇక్కడ మీరు ఏం చేస్తారు, హాస్టల్ ఎలా ఉంది, స్టడీ అవర్స్ లో చదువుకుంటున్నారా, ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టులు ఏవి, మీ ఫేవరెట్ ఫుడ్ ఏంటి, ఎవరితోనైనా గొడవ పడుతున్నారా, పెద్దయ్యాక ఏం చేస్తారు, హాస్టల్లో సరిగా వంట చేస్తున్నారా, ఎప్పుడైనా ఊరికి వెళ్లాలని అనుకుంటున్నారా, హాస్టల్లో ఇంకా ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది, మొక్కలకు నీరు పోస్తున్నారా, సీనియర్స్ బాగా చూసుకుంటున్నారా, హాస్టల్లో తాగడానికి నీరు ఉందా, స్నానం చేయ డానికి వేడి నీళ్లు వస్తాయా, మరుగుదొడ్లు, బాత్రూంలు సరిపోతాయా, ఇంకా కావాలా, ఇంకా ఎన్ని కావాలి, న్యూస్ పేపర్స్ చదివారా, ఎవరి వద్దనైనా ఫోన్స్ ఉన్నాయా, పెద్దయ్యాక ఏమవుతారు, తదితర వివరాలను విద్యార్థి నీలతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి మంచిగా చదువుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, హాస్టల్ వార్డెన్లు అనిత, వసంత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మార్గం..అజరామరం..!

## ః వాడవాడలా ఆయనకు ఘన నివాళులు - ఃబడుగుల తలరాతలు మార్చిన విధాతకు జేజేలు



ఎమ్మార్పీఎస్ నరసింహులు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి



తాడిపత్రిలో అన్నదానం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



అగాపే ఆశ్రమంలో అనా థ లకు అన్నదాన కార్యక్రమం



రాయలచెరువులో వైకాపా ఆధ్వ ర్యంలో అంబేద్కర్‌కు నివాళి



కమలపాడులో చిన్నా పెద్దా ఉత్సాహం



ఎఫ్-మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో.



సీఐతో కలిసి పిన్నేపల్లి యువత ఆధ్వర్యంలో..

తాడిపత్రి, ఏప్రె ల్ 14, ప్రభాతవార్తః బడుగు బలహీన వర్గాల తలరాతలు మార్చిన విధాత, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు ఆయన జయంతి సందర్భంగా సోమవారం వాడవాడలా జనం జేజేలు పలికారు. యాడికిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించి ఉన్నత పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమా ల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దార్శనికత అణగారిన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిందని, ఆయన ఒక వర్గానికో, కులానికో, మతానికో చెందిన వారు కాదని, ఆయన మేధోసంపత్తి సర్వ వ్యాపితమని పలువురు పేర్కొన్నారు.

యాడికి ఉన్న త పాఠశాలలోని విగ్రహం వద్ద నివాళులర్పించిన

అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఏడు దశాబ్దాలు దాటినా మరవని ఆయన మేధస్సు రాజ్యాంగ రచన ద్వారా తేటతెల్లమైందని కొనియాడారు. తాడపత్రిలో ఎమ్మార్పీఎస్ నాయకులు, యాడికి అగాపే వృద్ధాశ్రమంలో నగరూరు శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కమలపాడు, పిన్నేపల్లిలో చిన్నా పెద్దా తేడా లేకుండా అంబే ద్కర్ జయంతిని ఓ పండుగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సీఐ ఈరన్నతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, సూరి, ఆదినారాయణ, నాగరాజు, నిట్టూరు రంగస్వామి, మురళి, శ్రీకాంత్,కుళ్లా యప్ప, రామాంజి,శేఖర్, చిన్నరాముడు, వైకాపా మండల కన్వీనరు సంజీవ రాయుడు, నాయకులు నాగేష్, కొట్టే వెంకట్రా మిరెడ్డి,అశోక్, రామసుబ్బ య్య, శివయ్య, ఉపేంద్ర, మాల మాల మహానాడు నాయకులు రత్నకు మార్, సురేష్, విజయ్, ముత్తయ్య, బాలముని తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు

## .అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత...పరిటాల శ్రీరామ్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించిన సునీత...మూడేళ్లు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకున్నారన్న సునీత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

అంబేద్కర్ రాజ్యాంగం తీసుకొచ్చిన తర్వాత కూడా గ్రామాల్లో అంటరా నితం, కుల వివక్షను చూసి.. దానికి వ్యతిరేకంగా పరిటాల శ్రీరాములు పోరాడారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం ఆమె అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని సోమలదొడ్డి వద్ద ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తన సొంత ఖర్చులతో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా ప్రారంభానికి నోచుకోని ఈ విగ్రహాన్ని సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆవిష్కరి ంచారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయ కులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో 60లక్షల ఎన్.ఆర్. ఈ.జీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహా న్ని ఆవిష్కరి ంచారు. టిడిపి నాయకులు వాసుదేవరెడ్డి మొక్కుబడి మేరకు ఆంజనేయ స్వామి దగ్గర 101కొబ్బరి కాయలు కొట్టారు. ఎమ్మెల్యేగా ఈసారి పరిటాల సునీత గెలిస్తే 101కొబ్బరి కాయలు కొడుతానని మొక్కుకున్నట్టు వాసుదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలన మనమంతా ఇంత ఐక్యంగా, సమాన ంగా జీవిస్తున్నా మన్నారు. ఆరోజుల్లో రామగిరి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎస్సీలను కనీసం బావుల్లో నీరు కూడా తాగనిచ్చే వారు కాదన్నారు. కానీ అప్పట్లో తన మామ పరిటాల శ్రీరాములు దీన్ని వ్యతిరేకించి.. ఎస్సీలకు బావుల్లో నీరు, తమతో పాటు కూర్చునే విధంగా చేశారన్నారు. దీన్ని చాలా మంది వ్యతిరేకించినా శ్రీరాములు ఎస్సీల పక్షాన నిలబడ్డారన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు మేమంతా సమానంగా ఉన్నామన్నారు. ఎక్కడ వివక్ష ఉన్నా తాము వ్యతిరేకి ంచామన్నారు. సోమలదొడ్డి వద్ద అంబేద్కర్ విగ్రహం ఉంటే బాగుంటుందని గ్రామస్థులు చెబితే.. పరిటాల శ్రీరామ్ సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. కానీ దాన్ని ఆవిష్కరించాలంటే.. మూడేళ్లుగా కొందరు నాయకులు పోలీసుల ద్వారా అడ్డుకున్నారన్నారు. ఆ రోజు చెప్పానని.. ఎమ్మెల్యే కాగానే విగ్రహాన్ని ఆవిష్కరిస్తానని.. ఇచ్చిన మా ట ప్రకారం ఆ మహనీయుని జయంతి రోజునే విగ్రహాన్ని ఆవిష్కరిం చామ న్నారు. పరిటా ల శ్రీరామ్ స్థానికంగా లేకపోవడం ఈ కార్యక్రమానికి రాలేదని.. త్వరలోనే ఇక్కడికి వచ్చి అంబేద్కర్‌కు నివాళులర్పిస్తారన్నారు. అంబే ద్కర్ అంటే కేవలం కొందరువాడు కాదని.. ఆయన అందరి వాడన్నా రు. ఆయన సూచించిన మార్గంలోనే మనమంతా నడవాలని పిలుపునిచ్చారు. మరోవైపు సోమలదొడ్డిలో 60లక్షలతో రోడ్లునిర్మి ంచామని..ని యోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పరిటాల సునీత చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.